విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell:9247819181, 8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల బుధవారం 3 జులై 2024 పేజీలు : 4 వేల : రూ.2

# డగ్స్ నియంత్రణకు సినిమా ఇండస్ట్రీ తోడ్పడాలి

- తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి...
- సినిమా ఇండస్ట్రీకి సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్...
- డ్రగ్స్ ముచ్చట వినరావొద్దు..



హైదరాబాద్ **మన వార్త** : అధికారంలోకి వచ్చినప్పటి నుంచే డ్రగ్స్ నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు పదే పదే సూచనలిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సినిమా ఇండస్ట్రీకి స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. డ్రగ్స్ సైబర్ క్రైమ్ నివారణకు సినిమా ఇండస్ట్రీ తోడ్పడాలంటూ సూచించారు. సమాజాన్ని పీడిస్తున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కేవలం సినిమా టికెట్ల ధర పెంపు కోసమో.. లేదా షూటింగుల అనుమతుల కోసం సినీ ప్రముఖులు ప్రభుత్వం దగ్గరకు రావద్దు .. సమాజాన్ని పీడిస్తున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.. అంటూ సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త సినిమాల విడుదలకు ముందు సినిమాలో ఉన్న తారలతో డ్రగ్స్‌పై అవగాహన వీడియోలు తయారుచేయాలన్నారు. అలా చేస్తేనే ప్రభుత్వం సహకారం అందిస్తుందని స్పష్టంచేశారు. వందల కోట్లు సంపాదిస్తున్నారు. సమాజానికి కూడా సినిమా ఇండస్ట్రీ మేలు చేయాల్సిందే కోట్ల రూపాయలు తీసుకుంటున్నప్పుడు ప్రజల బాగు కోసం సినిమా తారలు అవగాహన వీడియోలు తీయాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. థియేటర్లలో డ్రగ్స్ నియంత్రణ కోసం ఉచితంగా వీడియో ప్రదర్శించాలని కోరారు. డ్రగ్స్ నిర్మూలనను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని డ్రగ్స్ నియంత్రణ కోసం చిరంజీవి వీడియో సందేశం పంపారని గుర్తుచేశారు. దేశంలోని యువత డ్రగ్స్ బారిన పడొద్దని అవగాహన కార్యక్రమంలో భాగమైనందుకు మెగాస్టార్ చిరంజీవిని అభినందిస్తున్నానని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు అలాంటి వాళ్లు చాలా మంది ముందుకు రావాలని సమాజం నుంచి ఎంతో తీసుకుంటున్న సినిమా వాళ్లు, కొంతైనా తిరిగి ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్ సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయని వాటి నియంత్రణకు కృషిచేయాలని కోరారు.

## రాముడి జన్మస్థలం బిజెపికి గుణపాఠం



న్యూఢిల్లీ **మన వార్త** : రాముడి జన్మస్థలం అయోధ్య ప్రజలు బిజెపిని ఓడించి తగిన గుణపాఠం నేర్పారని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. సోమవారం లోక్‌నభలో రాష్ట్రప్రతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. సభలో మొదట వివిధ కమిటీల నియామకాలకు సంబంధించిన ప్రతిపాదనలను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సభ ముందుంచారు. ఆ తరువాత రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు స్పీకర్ ఓంబిర్లా అనుమతించారు. బిజెపి ఎంపి అనురాగ్ ఠాకూర్ చర్చను ప్రారంభిస్తూ మోడీ నాయకత్వంపై విశ్వాసంతో దేశ ప్రజలు వరుసగా మూడోసారి ఎన్‌డిఎను గెలిపించారని, మోడీ ప్రభుత్వం పేదరికాన్ని తరిమివేసేందుకు పనిచేస్తోందని అన్నారు. ఇడితో 55 గంటల విచారణ చేయించారని, కానీ ఏమీ లేదని స్పష్టమైందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజ్యాంగాన్ని రక్షించుకున్నామని, ఇప్పుడు బిజెపి నేతలు రాజ్యాంగం ముందు తలవంచి జై సంవిధాన్ అనడం ఆనందంగా ఉందని, రాజ్యాంగానికి రక్షణగా ఉంటామని, అధికారం కంటే నిజం గొప్పదని అన్నారు. అయోధ్య విమానాశ్రయం కోసం భూసేకరణ చేసి రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదని, చిరు వ్యాపారుల పొట్టకొట్టారని, దాని ప్రారంభానికి అదానీని పిలిచారని విమర్శించారు. రాములవారి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి సైతం మోడీ ఇదే ధోరణి అవలంబించారన్నారు. అయోధ్య ఉన్న ఫైజాబాద్ ఎంపి నియోజకవర్గంలో ఇండియా ఫోరం నేత ఘన విజయం సాధించారని, రాముడి జన్మస్థలం బిజెపికి గుణపాఠం నేర్పిందని, స్పష్టమైన సందేశం ఇచ్చిందని పేర్కొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## ఫ్రెండ్లీ పోలీసింగ్ నేరగాళ్లకు కాదు

- ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య సైబర్ క్రైమ్
- డ్రగ్స్ మహమ్మారితో కుటుంబం, వ్యవస్థ నాశనమవున్నాయి
- డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించాం
- సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ **మన వార్త** : రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకు మాత్రమే.. నేరగాళ్లకు కాదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపడం తమ ప్రభుత్వం బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోకు సంబంధించి 27 ఫోర్ వీలర్స్, 40 బైక్స్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు 14 ఫోర్ వీలర్స్, 30 బైక్‌లను ప్రభుత్వం అందజేసింది. ఈ కొత్త వాహనాలను సీఎం రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పోలీస్ వ్యవస్థకు కావాల్సిన నిధులు, అధికారులను కేటాయించాం అని తెలిపారు. ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య సైబర్ క్రైమ్. నేరాలను ఎదుర్కోవడంలో రాష్ట్రంలో సైబర్ క్రైం టీమ్ సమర్ధవంతంగా పని చేస్తోంది. వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. డ్రగ్స్ మహమ్మారితో కుటుంబం, వ్యవస్థ నాశనమవుతాయి. దురదృష్టవశాత్తు గల్లీ గల్లీలో డ్రగ్స్ వాడకం విచ్చలవిడిగా పెరిగింది. ఈ క్రమంలో డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించాం. గంజాయి మత్తులో నేరాలు జరుగుతున్నాయి. చిన్నారులపై దాష్టీకం జరుగుతున్న ఘటనలకు కారణం మాదకద్రవ్యాలే. తెలంగాణ యువకులు డ్రగ్స్‌కు బానిసలు కాకుండా.. సమస్యలపై పోరాటం చేసే సమర్థులుగా ఉండాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. డ్రగ్స్ నియంత్రణలో సమర్ధవంతంగా పనిచేసినవారికి పదోన్నతి కల్పిస్తాం. ఇందుకు సంబంధించి శాసనసభలో చర్చించి చట్టాన్ని రూపొందిస్తాం. మీడియా.. రాజకీయ వివాదాలపై కాకుండా సమాజంలో సమస్యలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. ఇలాంటి కార్యక్రమాలపై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మీడియాపై ఉందని పేర్కొన్నారు.

## సంక్షేమాన్ని గాలికి వదిలేశారు

- నిరుద్యోగులను నిలువునా ముంచేశారు : హరీశ్‌రావు...




హైదరాబాద్ **మన వార్త** : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా తయారైందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సంక్షేమానికి సమాధి కట్టేశారు.. నిరుద్యోగులను నిలువునా ముంచేశారని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. నిరుద్యోగులు రోడ్డెక్కి నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఆంక్షలు తప్ప పెన్షన్లు లేవు. ఒకటో తేదీన జీతాలు ఇస్తామని గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. మే, జూన్ మాసాలకు సంబంధించిన పెన్షన్లు ఇవ్వలేదు. పక్కనే సీఎం చంద్రబాబు పాత బకాయిలు కలిపి ఏడు వేల పెన్షన్ ఇచ్చిండు. రేవంత్ నెలకు పెన్షన్ నాలుగు వేలు చేస్తా అని చేయలేదు. ఇచ్చే రెండు వేల పెన్షన్ కూడా రెండు నెలల నుంచి ఇవ్వడం లేదు. అర్హులైన వారికి పెన్షన్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. ఏడు నెలల కాంగ్రెస్ పాలనలో పారిశుద్ధ్యం పడకేసింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోతోంది. ఏడు నెలల కాలంలో ఏడు పైసలు కూడా విడుదల చేయలేదు. ఆ రోజు కేసీఆర్ ప్రభుత్వంలో పల్లె ప్రగతి కింద ప్రతి పల్లెకు జనాభా ప్రతిపాదన నిధులు ఇచ్చాం. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చాం. కాంగ్రెస్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి నెలలు గడుస్తుంది. ఎన్నికలు పెట్టే పరిస్థితి లేదు. ఈ నెల 4న జిల్లాల పరిషత్‌ల పదవీకాలం ముగియనుంది. దానికి ఎన్నికలు పెట్టే ఆలోచనలో లేదు. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు విడుదల చేసి పారిశుద్ధ నిర్వహణను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.

## టేకాఫ్‌కు ముందే విమానంలో మృతి చెందిన మహిళ



**మన వార్త** దాదాపు నాలుగేళ్ల తర్వాత ఇండియాలో ఉన్న తన కుటుంబాన్ని చూడాలని ఎంతో సంతోషంతో విమానం ఎక్కిన మహిళ, ఆ కోరిక తీరకుండానే విమానంలో తన సీటులోనే చనిపోయిన విషాదకర ఘటన ఇటీవల చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే, భారత సంతతికి చెందిన 24 ఏళ్ల మన్‌ప్రీత్ కౌర్, నాలుగేళ్ల తర్వాత మొదటిసారిగా ఇండియాలోని తన కుటుంబాన్ని చూడటానికి జూన్ 20న ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ నుంచి ఢిల్లీకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న విమానం ఎక్కింది. లోపల తన సీటు బెల్ట్ పెట్టుకుంటున్న సమయంలో ఒక్కసారిగా ఆమె కుప్పకూలిపోయారు. దీంతో వెంటనే విమాన సిబ్బంది ఆమెను కాపాడటానికి అత్యవసర వైద్య సహాయం అందించడానికి ప్రయత్నించినప్పటికి అప్పటికే మన్‌ప్రీత్ కౌర్ మృతి చెందారు. ఆమె స్నేహితుడు, గురుదీప్ గ్రేవాల్ మాట్లాడుతూ, విమానం ఎక్కే ముందు కూడా ఆమె ఆరోగ్యంగానే ఉంది. కానీ లోపల కూర్చున్నాక సీట్‌బెల్ట్ ధరించడానికి ప్రయత్నించినప్పుడు, ఆమె అశ్వస్థకు గురెకుప్పకూలిపోయి మరణించిందని తెలిపాడు. ఆమె మరణానికి కారణం క్షయవ్యాధి అయి ఉండవచ్చని తెలుస్తోంది. మన్‌ప్రీత్ కౌర్ మృతదేహాన్ని ఇండియాలోని స్వగ్రామానికి తరలించడానికి గ్రేవాల్ నిధుల సేకరణ చేస్తున్నారు. ఆమె 2020 మార్చిలో ఆస్ట్రేలియాకు వెళ్లారు. మన్‌ప్రీత్ ఆస్ట్రేలియా పోస్ట్‌లో పనిచేస్తున్నట్లు, చెఫ్ కావాలనుకుంటున్నారని ఆమె స్నేహితుడు పేర్కొన్నాడు.

## వర్షాకాలంలో తినకూడని కూరగాయలు



మన వార్త

వర్షాకాలం వ్యాధులను ఆహ్వానించే సమయం. ఉష్ణోగ్రతలో మార్పు, వానల కారణంగా కొన్ని కూరగాయలు అధిక తేమను కలిగి ఉండేందుకు కారణం అవుతుంది. బ్యాక్టీరియా, శిలీంధ్రాలు, సూక్ష్మ జీవుల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇలాంటి పదార్థాలను భోజనంలో చేర్చుకుంటే అనారోగ్యంపాలు కావాల్సి వస్తుంది. అందుకే ఈ టైంలో కొన్ని కూరగాయలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు నిపుణులు. ఆకు కూరలు: బచ్చలి, మెంతులు, కాలే వంటి ఆకు కూరలు వర్షాకాలంలో సులభంగా కలుషితం అయిపోతాయి. రుతుపవనాల కారణంగా వీటిపై సూక్ష్మ జీవులు, బ్యాక్టీరియా పెరుగుతాయి. వీటిని ఆహారంగా తీసుకున్నా అజీర్ణం, ఇన్ఫెక్షన్స్ లాంటివి జరగొచ్చు. కాలీఫ్లవర్, బ్రోకలీ: బ్రోకలీ రోజూ తీసుకున్నా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తాజా అధ్యయనం తెలిపింది. కానీ వర్షాకాలంలో బ్రోకలీ, కాలీ ఫ్లవర్ కు దూరంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే వాటి ఆకులపై పురుగులు రెట్టలు వేయొచ్చు. దీనివల్ల ఇన్ఫెక్షన్స్ వచ్చి హెల్త్ పాడవుతుందని హెచ్చరిస్తున్నారు. వంకాయలు: వంకాయ మొక్క తెగుళ్ల నుంచి తనను తాను కాపాడుకునేందుకు ఆల్కలాయిడ్స్ అని పిలవబడే కెమికల్స్ ను డెవలప్ చేస్తుంది. దీనివల్ల ఈ మొక్క వంకాయలు విషపూరితం అవుతాయి. ఇది స్కిన్ అలెర్జీ, వికారం లాంటి రియాక్షన్స్ ఉంటాయి. బీన్స్, బఠానీ: బీన్స్, బఠానీ లాంటి కూరగాయలు తేమను నిలుపుకోగలవు. శిలీంధ్రాల పెరుగుదలకు అనువుగా ఉండగలవు. అయితే తప్పనిసరి పరిస్థితుల్లో తినాల్సి వస్తే బాగా ఉడికించాలని సూచిస్తున్నారు నిపుణులు. లేదంటే అంటువ్యాధుల ప్రమాదాన్ని పెంచగలవు.

## గంగుల పుల్లయ్య దశ దిశ కర్మకు హాజరైన సొసైటీ అధ్యక్షుడు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 2 (మన వార్త ప్రతినిధి ఫాల్గుణ )**కల్లూరు పట్టణ వాస్తవ్యుడు టిపిసిసి సభ్యుడు నాగ సీతారాములు మావయ్య గంగుల పుల్లయ్య దశ దిశ కర్మ కు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు మరియు కొత్తగూడెం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల రంగారావు మండే శ్రీను కోమారి రవీందర్ తదితరులు పాల్గొని చిత్రపటానికి నివాళు లర్పించడం జరిగింది.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో చల్మెడ పూజలు





**వేములవాడ జూలై 02 ( మన వార్త ప్రతినిధి )**వేములవాడ శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవాన్ని పట్టణ గౌడ కులస్తులు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు వేములవాడ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవిరాజు, సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డితో కలిసి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా వారికి గౌడ కులస్తులు స్వాగతం పలికి శాలువతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ మహోత్సవంలో పట్టణ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, జోగిని శంకర్, గోలీ మహేష్, సిరిగిరి రామచందర్, సీనియర్ నాయకులు కొండ కనుకయ్య, ముద్రకోల వెంకటేశం, నేరెళ్ల శ్రీధర్ గౌడ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, గజ్జెల రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పొన్నం శ్రీధర్ గౌడ్, రూరల్ మండలాధ్యక్షుడు గోసుకుల రవి, సుంకపాక రాజు, మైలారం రాము, సందీప్, రాకేష్, తదితరులు ఉన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురండి



**-ఎంపీపీ వైయస్సార్.**

**హైదరాబాద్ ఇంచార్జి భాస్కర్ చారి,జులై 2( మన వార్త)** మేడ్చల్ జిల్లా మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని రైల్వే అండర్ బ్రిడ్జ్ ( RUB ) పనులను మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్ తో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ త్వరగా నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలసిందిగా అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రాకపోకులకు సులువుగా ఉండేటట్టుగా రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్వ రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వంశీధర్ రెడ్డి, మహేష్, శ్రీ పాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే






**హైదరాబాద్ ఇంచార్జి భాస్కర్ చారి,జులై 2( మన వార్త)** అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే నంబర్ 1 నియోజకవర్గం గా తీర్చిదిద్దాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం లో ఉప్పల్ సర్కిల్ డీసి ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అందరూ తమ డివిజన్ల లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ మెంబర్ చిలుకనగర్ కార్పొరేటర్ బన్నాల గీత, డీఈ నాగేందర్ తో పాటు వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల వరుస దాడులతో భయాందోళనలకు గురవుతున్న ప్రజలు



**జహీరాబాద్, జులై 2(మన వార్త ప్రతినిధి):** కుక్కలు రెచ్చిపోయి విచ్చల విడిగా తిరుగుతూ, ప్రజలపై వరుస దాడులు చేస్తూ తీవ్ర గాయాల పాలు చేస్తుండడంతో, ప్రజలు తీవ్ర భయ భ్రాంతులకు గురి అవుతున్నారు. జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండల కేంద్రంలో కుక్కల వరుస దాడులతో వృద్దులు, విద్యార్థులు బయటకు రావాలంటే భయ పడుతున్నారు. సోమవారం1వ తరగతి విద్యార్థి పై దాడి చేసి గాయ పరిచిన కుక్కలు, రెండవ రోజు ఆజన్ అనే 8వ తరగతి విద్యార్థిడిని, ఓ వృద్దుడిని కరిచి తీవ్రంగా గాయ పరిచాయి. రోజు రోజుకు కుక్కల దాడి పెరగడంతో ప్రజలు ఆందోళనకు గురి అవుతున్నారు. అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకుని కుక్కల భారీ నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ...



**వేములవాడ, జులై 02 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణంలో మహాలక్ష్మి వీధిలోని గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ తల్లి ,బద్దీ పోచమ్మ బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ప్రజలుపాడిపంటలతో ఆనందంగా ఉండాలని వేడుకొన్నారు.అనంతరం ప్రభుత్వ విప్ ను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## బిఎస్పి సెంట్రల్ కోఆర్డినేటర్ లను కలిసిన వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు



**వేములవాడ జూలై 02 ( మన వార్త ప్రతినిధి )**తెలంగాణ రాష్ట్రంలో బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేయడానికి హైదరాబాద్ కు వచ్చిన సెంట్రల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యుడు అశోక్ సిద్దార్థతో పాటు నితిన్ సింగ్ ను వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు గసికంటి అరుణ్ కలిశారు.ఈ సందర్భంగా హైదరాబాద్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని ముఖ్య అతిథులకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛన్ని అందజేశారు.ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంతో పాటు వేములవాడ నియోజకవర్గంలో కూడా బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు.అలాగే వేములవాడ లో పార్టీని బలోపేతం చేయడానికి రాష్ట్ర నాయకత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు.ఉచిత హామీల పేరుతో కాంగ్రెస్ బిజెపి పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు.అధికార పార్టీల తప్పులను ఎత్తి చూపి ప్రజలకు అండగా బహుజన సమాజ్ పార్టీ ఉంటుందని అన్నారు.

అనంతరం పలు అంశాలపై చర్చించినట్టు తెలిపారు.

## వేములవాడ నుండి సికింద్రాబాద్ వెళ్లే మహిళ ప్రయాణికులకు శుభవార్త చెప్పిన డిపో మేనేజర్



**వేములవాడ జూలై 02 ( మన వార్త ప్రతినిధి )** టి జి ఎస్ ఆర్ టి సి వేములవాడ డిపో నుండి జెబిఎస్ కు నడిచే డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళలకు డిపో మేనేజర్ చేరాల మురళీకృష్ణ శుభవార్త చెప్పారు. జేబీఎస్ కు వెళ్లే బస్సులో ప్రయాణించిన మహిళలకు లక్కీ డ్రా బాక్స్ ఏర్పాటు చేశారు. మహిళలు తమ టికెట్ వెనకవైపు తమ పేరు సెల్ నెంబర్ రాసి డ్రైవర్ వెనుక ఉన్న బాక్స్ లో వేయాలని సూచించారు 15 రోజులకు ఒకసారి డ్రా తీసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను 16వ తేదీన అందిస్తామని తెలియజేశారు.

## తెలంగాణ ఉద్యమంలో వంతు పాత్రగా పోషించిన ఓదెల నరేష్



**వేములవాడ జూలై 02 ( మన వార్త ప్రతినిధి)** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి చెందిన ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ ఈరోజు కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను వికలాంగుడు ఓదెల నరేష్ తన గోడును వెల్లడిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్కు వినతిపత్రం అందజేశారు వికలాంగుడు ఓదెల నరేష్ గత 2016 నుండి అనేక రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నా అని మంత్రికి విన్నవించాడు.2011 నుండి అనేక రకాల పోటీ పరీక్షలు రాసిన కానీ విజయం దక్కలేదాని మంత్రి ముందు కన్నీరు మున్నీరూ ఐయ్యడు వికలాంగుడు ఓదెల నరేష్ తల్లిదండ్రులు వృద్ధులు పనిచేయని స్థితిలో ఉన్నారు చాలాసార్లు కుటుంబం రోడ్డు పాలు అయిన పరిస్థితి వికలాంగుడు ఓదెల నరేష్ కి ఇప్పటికి ఎటువంటి ఆధారం లేదు అని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వికలాంగుని గుర్తించి తనను ఆదుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను వేడుకున్నాడు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలను నిరసిస్తూ బిజెపి ధర్నా



**జహీరాబాద్, జులై 2(మన వార్త ప్రతినిధి):** పార్లమెంటు లో రాహుల్ గాంధీ హిందువులను అవమాన పరుస్తూ మాట్లాడారని జహీరాబాద్ లో బిజెపి నాయకులు ధర్నా, ర్యాలీ నిర్వహించారు. బిజెపి జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి, బస్టాండు వద్ద రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్నాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్లో హిందువుల మనోభావాల ను అవమానిస్తూ పార్లమెంటు సభలో మాట్లాడారని ఆరోపించారు. హిందువని చెప్పుకునే వారు మోసగాళ్లనీ, రెచ్చగొట్టే అబద్ధపు మాటలతో, ప్రశాంతంగా ఉన్న సమాజంలో రక్తపాతం సృష్టిస్తున్నారని అన్నారన్నారు. రాహుల్ గాంధీ హిందూ సమాజానికి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని, ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని, కేవలం మైనార్టీ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ పై వత్తిడి తెచ్చి క్షమాపణ చెప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్ పాటిల్, సుధీర్ బండారి, శ్రీనివాస్ గౌడ్, బక్కయ్యగుప్తా, శ్రీనివాస్ గుప్తా, కిష్టన్న, జనార్దన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు విశ్వనాథ్ స్వామి, మండల అధ్యక్షులు వైద్యనాథ్, ఓంకార్ యాదవ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ బోనాలకు ముందస్తు ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్



**హైదరాబాద్ ఇంచార్జి భాస్కర్ చారి,జులై 2( మన వార్త)**ఉప్పల్ బోనాల దృశ్య ముందస్తు ఏర్పాట్లను కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఉప్పల్ లోని మహంకాళి ఆలయ ప్రాంతంలో ఓపెన్ డ్రైనేజీ,సీసీ రోడ్డు సమస్య తీవ్రంగా ఉంది. మంగళవారం కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ మహంకాళి దేవాలయం దగ్గర రూ 22.5లక్షలతో జరుగుతున్న సిసి రోడ్,పనులను పరిశీలించారు. సకాలంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టారు. డివిజన్ లోని మిగతా ఆలయాల వద్ద కూడా ఇదే తరహాలో సమస్యలు లేకుండా చర్యలు చేపట్టనున్నట్టుగా రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ వసంత, బజార్ జగన్నాథ గౌడ్,మీనంపల్లి ఆండాలు,సల్ల ప్రభాకర్ రెడ్డి,పాలడుగు లక్ష్మణ్, మహంకాళి నరసింహ,మహంకాళి సాయిలు, తీగ విఠల్, మీనంపల్లి సురేష్, మీనంపల్లి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులకు వీడ్కోలు సమావేశం



**-హాజరైన నాఫ్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు**

**-ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు సన్మానం**

**గంభీరావుపేట ,జులై 2(మన వార్త ప్రతినిధి):**


పదవీ కాలం ముగిసిన సందర్భంగా గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా నాఫ్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు హాజరయ్యారు.ప్రజాప్రతినిధులకు నాయకులు శాలువలతో సన్మానం చేశారు.ఈ సమావేశంలో ఎంపీపీ కరుణ, జెడ్పీటీసీ విజయ, వైస్ ఎంపీపీ లత, ఎంపీడీఓ రాజేందర్, సెస్ డైరెక్టర్ నారాయణ రావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ వేములవాడ డివెన్ ఆధ్వర్యంలో డాక్టర్లకి చిరు సన్మానం...



**వేములవాడ జూలై 02 ( మన వార్త ప్రతినిధి )**సోమవారం రోజున డాక్టర్స్ డే సందర్భంగా వాసవి క్లబ్ వేములవాడ డివైన్ ఆధ్వర్యంలో డాక్టర్లకి చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ నరాల శ్రీనివాస్ రీజనల్ చైర్ పర్సన్ వంగల కిరణ్ కుమార్ రీజినల్ సెక్రటరీ సిద్ధంశెట్టి వేణు జోనల్ చైర్పర్సన్ కొమురవెల్లి సంతోష్ కుమార్ క్లబ్ అధ్యక్షులు దైత సంపత్ కుమార్, సెక్రటరీ శ్రీకర్ గుప్తా క్లబ్ ఉపాధ్యక్షులు దూపల్లి బాలాజీ మరియు సభ్యులు పాల్గొనడం జరిగింది.

## చిట్కుల్ పెద్ద చెరువు ఘటనపై హైకోర్ట్ సీరియస్



**-ప్రభుత్వానికి నోటీసులు జారీ**

**పటాన్ చెరువు, జులై 2(మన వార్త ప్రతినిధి డి.రాము )**చిట్కుల్ పెద్ద చెరువులో కాలుష్యం కారణంగా టన్నుల కొద్ది చేపలు మృతిచెందడంపై ప్రభుత్వానికి సోమవారం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఓ ఆంగ్లపత్రికలో ప్రచురితమైన కథనాన్ని హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా పరిగణనలోకి తీసుకుంది. దాదాపు 10 టన్నుల చేపలు మృతిచెందాయని అంచనా. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశిస్తూ విచారణను ఈనెల 16కు వాయిదా వేసింది.

# ఎంఈవో గా మియాపురం మధుసూదనాచారి



**శంకరపట్నం,జూలై 02(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**శంకరపట్నం మండల ఎంఈవో గా మియాపురం మధుసూదనాచారికి బాధ్యతలు అప్పగిస్తూ సోమవారం డీఈవో జనార్ధన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. గత నాలుగు రోజుల క్రితం సైదాపూర్ మండలం దుద్దెనపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల నోపాధ్యాయుడు కొమ్మెర శ్రీనివాస్ రెడ్డికి బాధ్యతలు అప్పగించగా,, ఎక్కువ మండలాలలో విధుల నిర్వహణ తలకు మించిన భారంగా మారిందని విధుల పట్ల నిరాసక్తత చూపారు. ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ చేర్పులు మార్పులు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ మేరకు మానకొండూర్ మండలం వేగురుపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మియాపురం మధుసూదనాచారికి కరీంనగర్ అర్బన్,కరీంనగర్ రూరల్,గన్నేరువరం,తిమ్మాపూర్,మానకొండూర్,శంకరపట్నం మండలాలకు ఎంఈవో గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

## మాదకద్రవ్యాలను అరికట్టేందుకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేస్తాం

**–బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కని సంజయ్ కుమార్.**

**శంకరపట్నం,జూలై 02(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**మాదకద్రవ్యాలను అరికట్టేందుకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని జక్కని సంజయ్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ శంకరపట్నం మండలంలో గ్రామ గ్రామాన మాదక ద్రవ్యాల వలన యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, గత కొద్ది రోజులుగా చాలా మంది పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని,చదువులు మానివేసి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అట్టి మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని అన్నారు.త్వరలో మాదక ద్రవ్యాల నిరోధక సైనికుల ఫోరం ఏర్పాటు చేస్తామని తెలిపారు.మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు,పోలీసు అధికారుల సహకారంతో యువజన సంఘాలను, మహిళా సంఘాల ప్రతినిధులతో,ప్రజా ప్రతినిధులు,కుల సంఘాల ప్రతినిధులతో కలిసి గ్రామ గ్రామాన పిల్లలకు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సులు నిర్వహించి ప్రణాళిక బద్ధంగా పని చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొంగోని అభిలాష్ గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్, టిడిపి నాయకులు ఆరిఫ్,నాయకులు చల్లూరి రాజేందర్,మహేష్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత యస్ ఐ ఆత్మహత్యకు కారణాలపై దర్యాప్తు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 2 (మనవార్త ప్రతినిధి ఫాల్గుణ)**దళిత యస్.ఐ.అధికారి ఆత్మహత్యకు కారణంపై ఉన్నత దరియప్తు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు.జోగారావు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అత్యవసర సమావేశంలో మోదుగు.జోగారావు మాట్లాడుతూ ఆశ్వారావుపేటలో యస్.ఐ.గా విధులు నిర్వహిస్తున్న శ్రీ రాములు శ్రీను ఆత్మహత్య చేసుకునే విధంగా ఇబ్బందులకు గురిచేసిన అగ్రకుల అధికారులపై తక్షణమే ఉన్నత కమిటీని ఏర్పాటు చేసి,ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకొని,వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. దళిత అధికారులు తమవిధులను సక్రమంగా చేసుకునే విధంగా వారికి అన్ని రకాలుగా ప్రభుత్వం సహకారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారులి

# సీనియర్ నాయకుడిని పరామర్శించిన చల్మెడ



**వేములవాడ జూలై 02 ( మన వార్త ప్రతినిధి)** వేములవాడ పట్టణ బిఆర్ఎస్ నాయకుడు మైలారం రాము తల్లి మైలారం లక్ష్మికి ఇటీవల తన కంటికి శస్త్ర చికిత్స జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మడ లక్ష్మీనరసింహారావు లక్ష్మీని పరామర్శించి ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవిరాజు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, మారం కుమార్, జోగిని శంకర్, సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, సుంకపాక రాజు, ప్రేమ్ చారి, రూరల్ మండలం అధ్యక్షు గోసుకుల రవి, రఫిక్, ఉమర్, తదితరులు ఉన్నారు.

## అనుమానస్పదంగా ట్రాక్టర్ కేజీవీల్స్ కిందపడి వ్యక్తి మృతి



**శంకరపట్నం,జూలై 02(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ట్రాక్టర్ కేజీవిల్స్ కిందపడి అనుమానస్పదంగా మృతి చెందిన సంఘటన వెంకట్రావుపల్లెలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే,, కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామానికి చెందిన గాజవెన మల్లయ్య (39) తన అత్తగారి గ్రామమైన హుజురాబాద్ మండలం వెంకట్రావుపల్లె గ్రామంలో రెండు ఎకరాల భూమి కొనుగోలు చేసి ఒక ఎకరం పొలం కౌలుకు తీసుకొని మొత్తం మూడు ఎకరాల వ్యవసాయం సాగు చేస్తున్నాడు.ఈ క్రమంలో సోమవారం సాయంత్రం పొలం దున్నేందుకు వెంకట్రావుపల్లెకు వెళ్లాడు.అతని పొలానికి కొంత దూరంలో ఇతరుల వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ కేజీవీల్స్ తో తొక్కబడి శవమై కనిపించాడు. ఆయన మృతి పై గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.మృతుడు మల్లయ్యకు భార్య ఇద్దరు కూతుళ్లు ఒక కొడుకు ఉన్నాడు.తన భర్త మృతిపైఅనుమానం ఉన్నట్లు భార్య లావణ్య హుజురాబాద్ సిఐ బొల్లం రమేష్ కు ఫిర్యాదు చేసింది.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సీఎం రేవంత్ తో నోకియా బృందం భేటీ.



**హైదరాబాద్ ఇంచార్జి భాస్కర్ చారి,జులై 2( మన వార్త)** సీఎం రేవంత్ రెడ్డి తో నోకియా జర్మనీ ప్రతినిధి బృందం సెక్రటేరియట్ లో భేటీ అయింది. తెలంగాణలో పెట్టుబడుల నేపథ్యంలో ముఖ్యమంత్రి వారితో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో గ్లోబల్ హెడ్ మార్టిన్, నోకియా గ్లోబల్ బిజినెస్ డెవలప్మెంట్ డైరెక్టర్ వెంకట్, ఎస్ నారాయణయ్య, సేల్స్ గ్లోబల్ హెడ్ మాయాంక్ భాటియా, ఎమ్మెల్యే మదన్మోహన్ పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల కలశాలను సందర్శించిన రాష్ట్ర ఉన్నతాధికారులు



**జహీరాబాద్, జులై 2(మన వార్త ప్రతినిధి):** జహీరాబాద్ మండల పరిధి అల్గోల్ లో గల మైనార్టీ బాలుర కలశాలను తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ జనరల్ మేనేజర్ జూబెదా బేగం, మేనేజర్ జనార్ధన్ రెడ్డి, సంగారెడ్డి డీయమ్ డబ్ల్యూఓ దేవుజ, కమీషన్ సభ్యులు సందర్శించినట్లు ప్రిన్సిపల్ లు కే యస్ జమీల్, జె రాములు లు మీడియాకు విడుదల చేసిన సంయుక్త పత్రికా ప్రకటనలో తెలిపారు. కళాశాల క్యాంపస్ లో గల కామన్ సర్వీస్ సెంటర్ ను పరిశీలించి, అందులో ప్రభుత్వ శిక్షణ కార్యక్రమాల ఏర్పాటు గురించి సభ్యులతో చర్చించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ సమీయుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ ఇర్ఫాన్ తో పాటు, ఇతర బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సభకు భారీగా తరలిరండి



**చందుర్తి మండల్, జులై 2: (మన వార్త ప్రతినిధి ముఖేష్):** చందుర్తి మండలం లో తెలంగాణ సాయుధ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకలు సందర్భంగా మంగళవారం చలో సిరిసిల్ల పోస్టర్లు చందుర్తి కురుమ సంఘం మండల అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ...జులై 4 న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. కావున అధిక సంఖ్యలో కురుమ, యాదవ, బడుగు, బలహీన వర్గాలు తరలిరావాలని అన్నారు. అలనాడు నైజాం నిరంకుశత్వ పాలనకు, పెత్తందారులు, జరిగిందారులు, జగిందార్ల దోపిడీకి వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి అంటూ సాగిన ఉద్యమంలో తుపాకీ తూటాలకు బలి అయిన బహుజన బిడ్డ దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలకు మండలంలో నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వెళ్లి విజయవంతం చేయాలని మండల కురుమ సంఘం సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనకయ్య, మాజీ సెస్ డైరెక్టర్ జడల శ్రీనివాస్ యాదవ్, బత్తుల కమలాకర్, తిప్పని శ్రీనివాస్, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు బొజ్జ కనకయ్య, మ్యాకల పరశురా పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పథకం పేదలందరికీ వర్తింపజేయాలి



**వేములవాడ ,జులై 2 (మనవార్త ప్రతినిధి బి నందు రావు )** బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గృహ జ్యోతి పథకంలో భాగంగా ప్రతి పేదవాడికి 200 యూనిట్లు విద్యుత్ వరకు అమలు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు 8 నెలలు పూర్తి కావస్తున్న మీరు ఇచ్చిన గృహ జ్యోతి పథకం గ్రామాల్లో పేదవారికి పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. కావున మండల స్థాయిలో గ్రామాల వారిగా అర్హులైన ప్రతి పేదవాడికి గృహజ్యోతి పథకం అమలు చేయాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ పక్షాన ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, ఆవుల మల్లయ్య, బొడ్డు రాజలింగం, కుడుకల మల్లయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధిపై నిర్లక్ష్యం



**–బిజెపి పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు**

**వేములవాడ జూలై 02 ( మన వార్త ప్రతినిధి)** తెలంగాణాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పై ఎన్నో వాగ్దానాలు చేసి తప్పించుకున్న గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం వహిస్తుందని వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు అన్నారు ఈ సందర్భంగా సంతోష్ బాబు మాట్లాడుతూ.. గత కొంత కాలంగా కోడెల మృత్యువాత, గోశాల నిర్వహణ లోపం ,ఇంజనీరింగ్ శాఖ వైఫల్యం, వసతి గదుల సమస్యలు ,భక్తులు క్యు లైన్ సమస్యలు , శానిటేషన్ సరిగా లేకపోవడం లాంటి ఇలా అనేక సమస్యలు భక్తుల ఫిర్యాదుల వచ్చిన ప్రభుత్వం నిర్లక్ష్యం బాధాకరం రాష్ట్రంలో గ్రేడ్ 6ఎ గా గుర్తింపు ఉన్న దేవాలయానికి ఎన్నో అనుబంధ దేవాలయాలు కలిగిన డిప్యూటీ కమీషనర్ స్థాయి అధికారి కార్యనిర్వహణ అధికారిగా ఉండవలసిన ఆలయానికి అస్థాయి అధికారి కాకుండా ఎక్కడో విధులు నిర్వహించే అధికారులను కేవలం ఇంచార్జీలుగా నియమించడం దేవాదాయ శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనం గత నెల రోజుల వ్యవధిలో ఇద్దరు ఈవో లు మారడం శోచనీయం ఇకనైనా ఈ ప్రభుత్వం హిందూ దేవాలయాలపై నిర్లక్ష్యం వీడి భక్తుల మనోభావాలకు అనుగుణంగా వేములవాడ దేవాలయానికి ఐఎఎస్ క్యాడర్ అధికారిని కార్యనిర్వహణ అధికారిగా నియమించి దేవాలయ పవిత్రతను,భక్తుల సొమ్మును , భక్తుల మనోభావాలను కాపాడాలని భారతీయ జనతా పార్టీలో పక్షాన ప్రభుత్వాన్ని దేవాదాయ శాఖను డిమాండ్ చేశారు

## అక్రమంగా గంజాయి సేవించిన,విక్రయించిన,కలిగి ఉన్న కఠిన చర్యలు తప్పవు..

**–జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్...**

**వేములవాడ జూలై 02 ( మన వార్త ప్రతినిధి)**




అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని, ఎస్పీ మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రానికి చెందిన పుర్టీ బిర్ష అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రం లోని నబరంగాపూరు నుండి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి అక్కడి నుండి వేములవాడ, సిరిసిల్ల చుట్టుపక్కల ప్రాంతాలలో గంజాయికి అలవాటు పడిన వారికి ఎక్కువ ధరకు అమ్మడానికి వేములవాడ పట్టణ పరిధిలోని చెక్కపల్లి రోడ్ వైపు నడుచుకుంటూ తేదీ 01.07.2024 రోజున మద్యాహ్న సమయంలో వస్తున్నాడన్న నమ్మదగిన సమాచారం మేరకు వేములవాడ పోలీసులు అట్టి వ్యక్తిని చెక్కపల్లి రోడ్ లోని పెద్దమ్మ గుడి దాటినా తరువాత పట్టుకొగా అతని వద్ద ఉన్న నిషేదిత 14.590 కీలోల గంజాయిని సీజ్ చేసి పై వ్యక్తుని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.జిల్లాలో గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, గంజాయి కొన్న, సేవించిన, రవాణా చేసిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి, డయల్ 100 కి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.జిల్లాలో అక్రమ గంజాయి పై జిల్లా పోలీస్ ఉక్కుపాదం.యువత డ్రగ్స్ భారిన పది బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని,గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని, 2024 సంవత్సరంలో ఈ రోజు వరకు జిల్లాలో 41 కేసులలో 99 మందిని అదుపులోకి 34 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.జిల్లాలో గంజాయి కి అలవాటు పడిన వారిని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి గంజాయి వలన కలుగు అనర్ధాలపైన ,ఒకసారి కేసుల పాలైతే జరిగే నష్టాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.గంజాయి కి అలవాటు పడి మనుకోలేని స్థితిలో ఉన్నవారికోసం జిల్లాలో డి ఆడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి వైద్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్ ఐ లు ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మృణాల్ గ్లామర్ కి ఒక లెక్క ఉందంతే..!



**మన వార్త** సీతారామం తో తెలుగు తెరకు పరిచయమైన మృణాల్ ఠాకూర్ బాలీవుడ్ లో తనకున్న బోల్డ్ ఇమేజ్ కి దూరంగా ఇక్కడ సినిమాలు చేస్తుంది. సీతారామం, హాయ్ నాన్న రెండు సినిమాలు చేసి రెండితో హిట్లు అందుకున్న మృణాల్ ఠాకూర్ ఓ పక్క సినిమాలతో పాటు గ్లామర్ షోలో రెచ్చిపోతుంది. ముఖ్యంగా ఫోటో షూట్స్ తో అడ్డు గోడలను చెరిపేసి అమ్మడు చేస్తున్న రచ్చ అంతా ఇంతా కాదు. మృణాల్ ఫోటో షూట్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. కెరీర్ లో సినిమాలతో పాటు ఫోటో షూట్స్ తో కూడా మెప్పిస్తుంది అమ్మడు. లేటెస్ట్ గా ఫేస్ మేగజైన్ కోసం మృణాల్ క్రేజీ ఫోటో షూట్ చేసింది. ఆ ఫోటో షూట్ చూసిన వారెవరైనా మృణాల్ గ్లామర్ కి ఫిదా అవ్వకుండా ఉండలేరు. తెర మీద నటిగా తనని తాను ప్రూవ్ చేసుకుంటూ వస్తున్న అమ్మడు ఫోటో షూట్ అంటే చాలు గ్లామర్ షోతో రెచ్చిపోతుంది. ఆమె చేస్తున్న ఈ షో ఆమెకు మరింత మైలేజ్ వచ్చేలా చేస్తుంది. ఫేస్ మేగజైన్ కోసం మృణాల్ చేసిన ఈ క్రేజీ ఫోటో షూట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. దేవరకొండ హీరోతో చేసిన ది ఫ్యామిలీ స్టార్ తో నిరాశపరచిన మృణాల్ రిజల్ట్ ఎలా ఉన్నా సినిమాలో అమ్మడి యాక్టింగ్ కి మంచి మార్కులే పడ్డాయి. తెలుగులో నెక్స్ట్ సినిమా డిస్కషన్స్ లో ఉన్నాయి. ఐతే బాలీవుడ్ లో మాత్రం మృణాల్ ఠాకూర్ కి తను కోరుకుంటున్న ఆఫర్లు రావట్లేదు.

# రోబో 2.౦ అందుకే వదులుకున్నా..



భాషకు సంబంధం లేకుండా దేశవ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న లోకనాయకుడు కమల్ హాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం ఆరు పదుల వయసులో కూడా వరుసగా సినిమాలు చేస్తూ ఆయన బిజీ బిజీగా ఉంటున్నారు అని చెప్పాలి. ఇంకా యంగ్ హీరోలకు సైతం సాధ్యం కాని రీతిలో ఎన్నో అద్భుతమైన విన్యాసాలు చేస్తూ పాత్రల్లో ఆయన ఒదిగిపోతున్న తీరు అభిమానులు అందరినీ కూడా మంత్రముగ్ధుల్ని చేస్తుంది ఆడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో దొరకెక్కిన కల్కి మూవీలో ఒక కీలక పాత్రలో కనిపించారు కమల్. అయితే మరికొన్ని రోజుల్లో శంకర్ దర్శకత్వంలో వచ్చిన భారతీయుడు 2 అనే సినిమాతో ప్రేక్షకులు ముందుకు రాబోతున్నాడు.

# అల్వాల్ డిసి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు



**మల్కాజ్గిరి జిల్లా జూలై 2 (మన వార్త ప్రతినిధిబీ అంతోని)** మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం 133 డివిజన్ సెలెక్ట్ టాకీస్ సమీపంలో ని అంజన పూరి కాలనీ టి ఎల్ ఆర్ ఎవెన్యూ రోడ్లు పరిస్థితి గుంతలు గా మారాయి మారాయని కాలనీవాసులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వర్షాలు పడడంతో రోడ్లపై ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అల్వాల్ బిజెపి నాయకులు .డి వెంకటేష్ ఆధ్వర్యంలో అల్వాల్ డిసి శ్రీనివాస్ రెడ్డి ని కలిశారు రోడ్ల సమస్యలపై వివరించారు. మచ్చ బొల్లారం కౌకూర్ భరత్ నగర్ 30 అడుగుల సిసి రోడ్లను తక్షణమే పూర్తి చెయ్యాలని డిసి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.వెంకటేష్. పి. మల్లికార్జున్ యాదవ్. సుజాత. పద్మిని.ఆనంద్. అజిత్ సాయి. రమేష్. ప్రదీప్. బస్వంత్. జ్యోతి. డాక్టర్ చారి. మల్లేష్. శేఖర్ మరియు కాలనీవాసులు స్థానికులు పాల్గొన్నారు.

# భూ తగాదాలో అన్న మృతి

**జహీరాబాద్, జులై 2(మన వార్త ప్రతినిధి):** భూ తగాదాలో అన్నదమ్ములు కొట్టుకున్న సంఘటనలో అన్న చనిపోయినట్లు హద్నూర్ ఎస్ఐ తెలిపారు. జహీరాబాద్ నియోజక వర్గం న్యాల్కల్ మండలం మల్గి గ్రామంలో స్వయానా అన్నదమ్ములైన గొల్ల బాబు (53), గొల్ల వైజ్యనాథ్ (45) లు భూమి తగాదాలో కొట్టుకున్నారని, సంఘటనలో తీవ్ర గాయాల పాలైన గొల్ల బాబు మరణించాడని తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బీదర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, గ్రామంలో శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకుని హద్నూర్ పోలీసులతో పాటు ఝరాసంఘం, రాయికోడ్ పోలీసులతో భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు.

# పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శ...



**జమ్మికుంట, జూలై 02( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిసిసి స్టేట్ మేంబర్ పత్తి కృష్ణారెడ్డి సోదరుడు పాత్రికేయుడు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బీజేపీ నాయకులతో కలసి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జిల్లా అధ్యక్షులు వెంట జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి,మల్లేష్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపు రవి, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు ఊడుగుల రవి కుమార్ తదితరులు ఉన్నారు. అన్న చనిపోయినట్లు హద్నూర్ ఎస్ఐ తెలిపారు. జహీరాబాద్ నియోజక వర్గం న్యాల్కల్ మండలం మల్గి గ్రామంలో స్వయానా అన్నదమ్ములైన గొల్ల బాబు (53), గొల్ల వైజ్యనాథ్ (45) లు భూమి తగాదాలో కొట్టుకున్నారని, సంఘటనలో తీవ్ర గాయాల పాలైన గొల్ల బాబు మరణించాడని తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బీదర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, గ్రామంలో శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకుని హద్నూర్ పోలీసులతో పాటు ఝరాసంఘం, రాయికోడ్ పోలీసులతో భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు.

# పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం..





**జమ్మికుంట, జూలై 02( మన వార్త ప్రతినిధి):** ఇటీవల మృతి చెందిన పాత్రికేయుని కుటుంబాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రమర్శించారు. పీసీసీ మెంబర్ పార్టీ కృష్ణారెడ్డి సోదరుడు హుజురాబాద్ మండలం వెంకట్రావు పల్లి గ్రామానికి చెందిన పత్తి విష్ణువర్ధన్ రెడ్డి ఇటీవల గుండె పోటుతో అకాల మరణం చెందగా పీసీసీ మెంబర్ పార్టీ కృష్ణారెడ్డికుటుంబాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. అనంతరం ఈనాడు విలేఖరి తండ్రి మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తదనంతరం బస్టాండ్ ప్రాంతంలోని హోటల్ వద్దకు నడుచుకుంట వెళ్లి నాయకులతో, కార్యకర్తలతో కలసి టి త్రాగారు. ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణము నుండి హైదరాబాదుకు వెళ్ళేందుకు ఉదయం వేళల బస్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి హైదరాబాద్ కు ఎక్స్ప్రెస్ బస్సు నడిపే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా హుజూరాబాద్ నుండి జమ్మికుంట కు వెళ్ళడానికి రాత్రి పది దాటితే బస్ సౌకర్యం లేదని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రి రాత్రి 12 గంటల వరకు బస్ సౌకర్యం కల్పించేలా చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి, సాయిని రవి, కోటి ,మొలుగూరి సదయ్య, సారంగపానీ, నుంకరి రమేష్,రవీందర్,సలీం, సజ్జూ,రామారావు, కౌన్సిలర్లు రమ, వీరన్న ,రాము,మల్లయ్య, సారంగ%శీ%,రాజయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జక్కని సంజయ్ కుమార్ ను సన్మానించిన యం.ఆర్.పి.ఎస్ నాయకులు



**శంకరపట్నం,జూలై 02(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన జక్కని సంజయ్ కుమార్ ను మంగళవారం శంకరపట్నం మండల కేంద్రములో యం,ఆర్, పి,ఎస్, మండల అధ్యక్షులు కనుకుంట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు చల్లూరు రాజేందర్,అధికార ప్రతినిధి కోడూరి మహేష్ లు సన్మానించారు. ఇంకా ఎన్నో పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొంగొని అభిలాష్ గౌడ్, నాయకులు ఆరిఫ్,సామల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులకు ఘన సన్మానం..



**జమ్మికుంట, జూలై 02( మన వార్త ప్రతినిధి):** వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులను సన్మానించిన గ్రామస్థులు. వైద్యుల దినోత్సవం సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మొత్కులగూడెం ప్రజలు వైద్యులను ఘనంగా సన్మానించారు .పట్టణములోని సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్లు ఉడుగుల సురేష్, కామిశెట్టి కిషోర్, ముషం సురేష్ లను అదేవిదంగా ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోనగంటి రవికుమార్(పీ జే ఆర్), పొనగంటి రాంబాబు, పొనగంటి ప్రశాంత్, పొనగంటి సతీష్, పొనగంటి శంకర్, పొనగంటి మధు,తోట అఖిల్,సంపత్,పొనగంటి సతీష్, పొనగంటి ఆదర్శ్,బోనగిరి అరుణ్, సిరియాల విజయ్,ఆకుల పోశయ్య,రాములు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీటీసీ సభ్యున్ని అడ్డుకున్న పోలీసులు..



**కరీంనగర్,జులై02( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట జెడ్పీటీసీ సభ్యుడు శ్రీరాం శ్యామ్ ను కరీంనగర్ జెడ్పీ సర్వ సభ్య సమావేశానికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలనే డిమాండ్ తో కూడిన టీ షర్ట్ వేసుకుని వెళ్లడంపై అభ్యంతరం తెలిపారు. పోలీసులతో శ్రీరాం శ్యామ్ వాగ్వాదం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో4500 కుటుంబాలకు రెండో విడత దళిత బంధు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారి ఖాతాలపై ఫ్రీజింగ్ తొలగించి మిగతా రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండేళ్లుగా తిరుగుతున్నా అధికారులు పట్టించుకో లేదని ఆవేదన వ్యక్తపేశారు. నిరసన తెలిపే హక్కు మాకు ఉందని ప్రశ్నించారు.

# బిజెపి అగ్రనాయకత్వం మౌనంగా ఉండడం తగదు



**గంబీరావుపేట,జులై02( మన వార్త ప్రతినిది)** కేంద్రంలో తెలంగాణ మాల మహానాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నీట్ పై మౌనం ఎందుకు "నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్" డాక్టర్ కోర్సు అర్హత పరీక్షలో లక్షలాది విద్యార్థుల కష్టార్జితాన్ని నేలపాలు చేసి బిజెపి అగ్రనాయకత్వం మౌనంగా ఉండడం తగదు. నీట్ లీకేజీకి, నీట్ లో జరిగిన అక్రమాలకు కారణం ఎవరో గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడానికి బిజెపి పెద్దలు ప్రయత్నించాలి. ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపాను అని చెప్పుకునే ప్రధానమంత్రి కేవలం మనదేశంలో జరిగిన నీట్ అక్రమాలను ఆపలేకపోవడం సిగ్గుచేటు. ఓ వైపు పెరుగుతున్న ధరలు, పెరుగుతున్న నిరుద్యోగం, అత్యాచారాలు, బిజెపి పాలిత రాష్ట్రాల్లో సామాజిక వివక్షలు కొనసాగుతూ ఉంటే.. ఢిల్లీ పెద్దలు మౌనం వహిస్తూ చోద్యం చూస్తున్నారు. పైగా లక్షలాది మంది విద్యార్థులు రాత్రనకా పగలనకా కష్టపడి చదివి డాక్టర్లు కావాలని కలలు కంటూ ఉంటే ఢిల్లీ కేంద్ర ప్రభుత్వం లీకేజీలతో లక్షలాది విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లి వారి భవిష్యత్తును అగమ్య గోచరంగా మార్చటం శోచనీయం. ఇప్పటికైనా దీనికి బాధ్యులైన వారిని గుర్తించి వెంటనే నిజమైన, నిజంగా కష్టపడిన విద్యార్థులకు మేలు చేసే ప్రయత్నం చేయాలి లేదంటే నీట్ అక్రమాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని తెలంగాణ మాల మహానాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు.

# మన అమ్మాయిల చేతిలోనూ దక్షిణాఫ్రికా చిత్తు..



మన వార్త: టి20 వరల్డ్ కప్ ఫైనల్లో మెన్స్ జట్టు చేతిలో ఏడు పరుగుల తేడాతో ఓడిపోయి.. దక్షిణాఫ్రికా జట్టు ట్రోఫీని వదిలేసుకుంది. పురుషుల జట్టు టీ 20 ఫైనల్లో విజయం సాధిస్తే..టీమిండియా మహిళల జట్టు.. ఏకైక టెస్టులో సఫారీలను పది వికెట్ల తేడాతో మట్టికరిపించింది. ఇప్పటికే వన్డే సిరీస్ ను 3-0 తో గెలుచుకున్న భారత మహిళల జట్టు.. ఏకైక టెస్టులో విజయం సాధించి.. సత్తా చాటింది. చెన్నై వేదిక జరుగుతున్న తొలి టెస్ట్ లో భారత మహిళల జట్టు పది వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా పై అద్భుతమైన విజయాన్ని సాధించింది..232/2 తో సోమవారం రెండవ ఇన్నింగ్స్ (ఫాలో ఆన్) ను ప్రారంభించిన దక్షిణాఫ్రికా 373 పరుగులకు ఆలౌట్ అయింది. భారత జట్టు ఎదుట 37 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఈ టార్గెట్ ను భారత క్రీడాకారిణులు ఆడుతూ పాడుతూ చేదించారు. 9.2 ఓవర్లలోనే టార్గెట్ ఫినిష్ చేసి టీమ్ ఇండియాకు గ్రాండ్ విక్టరీ అందించారు.